క్లుప్తంగా

ప్రజలను మభ్య పెట్టేందుకే రాజీనామా వ్యాఖ్యలు



బాన్సువాడ: బాన్సువాడలో ఉప ఎన్నిక వస్తుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు మభ్య పెట్టేందుకే చేశారని కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆయన మాట్లాడారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మచ్చలేని నాయకుడని, పోచారం పార్టీ మారితే రాజీనామా చేయాలని, బాన్సువాడలో ఉప ఎన్నికలు వస్తాయని మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో వేరే పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు గుర్తుకు రాలేదా రాజీనామాలు అని విమర్శించారు. బాన్సువాడలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోచారమే గెలుస్తారని అన్నారు. నాయకులు కృష్ణారెడ్డి, ఖలేక్, నార్ల సురేష్ గుప్త, దాసరి శ్రీనివాస్, తదితరులున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా లక్ష్మీనారాయణ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలను స్వీకరించినట్లు సూపరింటెండెంట్ వసంతలక్ష్మి తెలిపారు. ఇటీవల బదిలీపై వెళ్ళిన ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ స్థానంలో ఇంచార్జి ప్రిన్సిపల్‌గా లక్ష్మీనారాయణ బాధ్యతలను స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా..

భిక్కనూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వీవీ రమణ వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ఇంపాక్ట్ డేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వర్‌రావు, ప్రముఖ సినీ నటుడు కేవీ ప్రదీప్ చేతుల మీదుగా వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా రమణ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. సికింద్రబాద్‌లో నిర్వహించిన 30 రోజుల శిక్షణలో రమణ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు.

కంటి వైద్య శిబిరం

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు రవీందర్ పటేల్ 74 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. నలుగురికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి వారిని కామారెడ్డి ఆస్పత్రికి సిఫారసు చేశారు.

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి వైద్యులు అరుణ్ పరీక్షలు నిర్వహించి ఫిజియోథెరపీకి సంబంధించిన వ్యాయామాలు చేయించారు. భవిత సిబ్బంది వెంకటేశం, శివకుమార్ తదితరులున్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ముంబోజిపేట, బాణాపూర్ తండాల్లో బుధవారం ఎంపీవో మలహరి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడడం వల్ల ఏర్పడే అనర్థాల గురించి గ్రామస్తులకు వివరించారు. ప్లాస్టిక్ పేపర్స్, కవర్లు, బాటిళ్లు సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు. హోటళ్లు, టీ స్టాళ్లలో ప్లాస్టిక్ కప్పులకు బదులు స్టీల్ గ్లాసు వినియోగించాలని సూచించారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో జరుగుతున్న పీజీ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు 207 మంది విద్యార్థులు బుధవారం హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని పరీక్షల నియంత్రణ అధికారిణి అరుణ తనిఖీ చేశారు. ఆమె వెంట సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సుధాకర్‌గౌడ్ ఉన్నారు.

మండల సమాఖ్యకు అవార్డు

బీబీపేట: 2022–23 ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి రుణాల మంజూరు, రికవరీలో వంద శాతం లక్ష్యం సాధించినందుకు బుధవారం హైదరాబాద్ రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన స్త్రీనిధి 11వ సర్వసభ్య సమావేశంలో బీబీపేట్ మండల సమాఖ్యకు ఉత్తమ అవార్డు అందింది. ఈ అవార్డును పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి సీతక్క చేతుల మీదుగా మండల సమాఖ్య అధ్యక్షురాలు సదాల స్రవంతి, ఏపీఎం రాజులు అందుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

బీబీపేట: రాంరెడ్డిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం ఆకతాయిలకు అడ్డాగా మారిందని సాక్షిలో ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగ బుధవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రాత్రి సమయంలో జరుగుతున్న ఆకతాయిల పనులను టీచర్, ఆయమ్మలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆకతాయి పనులు చేస్తే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు.



పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో..



మహమ్మద్ నగర్‌లో..



నిజాంసాగర్‌లో ..

బంద్ విజయవంతం

బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ బుధవారం విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్న మారణకాండను ఖండిస్తూ హిందూ సంఘాల సభ్యులు, బీజేపీ నాయకులు ర్యాలీలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు పాటించారు.

– సాక్షి నెట్‌వర్క్



లింగంపేటలో మూసిఉన్న దుకాణ సముదాయాలు

కొవ్వొత్తులతో ర్యాలీ



కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న యువకులు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంతో పాటు సర్వ గ్రామంలో బుధవారం రాత్రి స్థానిక యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా, దాడుల్లో మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ తీశారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు



సమావేశంలో ఎంపీడీవో ప్రవీణ్, ఇతర అధికారులు

దోమకొండ: మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం సంగమేశ్వర్‌లో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాలు, సారా నిషేధం కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అమ్మితే తమ దృష్టికి లేదా ఎక్సైజ్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈనెల చివరి లోపు గ్రామాల్లో నాటుసారా తయారీ పూర్తి నిర్మూలనకు ఎక్సైజ్‌శాఖ ప్రణాళిక తయారు చేసిందన్నారు. ప్రజలు అధికారులకు సహకరించి గంజాయి, డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు సాగర్, శ్వేత, పంచాయతీ కార్యదర్శి వసంత పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

బీబీపేట: జాతీయ మానవ హక్కుల సంఘం మండల నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బోదాసు సాయికుమార్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా రాజాగౌడ్, కార్యదర్శిగా నీల స్వామి, కన్వీనర్‌లుగా నరేష్, సిద్ధరాములు, డైరెక్టర్లుగా మహేష్, సురేష్, నాగరాజు, శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మాచారెడ్డి మండలంలో..

మాచారెడ్డి: జాతీయ మానవ హక్కుల కమిటీ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భరత్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ నరేష్, ప్రధాన కార్యదర్శులుగా సుతారి రవి, పొన్నాల సతీష్, మండల సోషల్ కన్వీనర్లుగా బట్టు రాహుల్, బూస ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు.

శ్రీకృష్ణ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని అడ్లూర్‌లో శివ పంచాయతన ప్రసన్నాంజనేయ శ్రీకృష్ణ దేవాలయం పునర్నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. సిద్దిపేటకు చెందిన జనమంచి సీతారామ శర్మ ద్వివేది ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమానికి నిర్వహించారు. కౌన్సిలర్ దంపతులు రాణి, మహేష్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు పార్శి విఠల్, తోట భూమయ్య, గ్రామ ప్రముఖులు ఉప్పు లక్ష్మీపతి, భూమయ్య, సుధాకర్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

కాచాపూర్‌లో సింగిల్ విండోను పునఃప్రారంభించండి



భిక్కనూరు: కాచాపూర్‌లో సింగిల్‌విండోను పునఃప్రారంభించాలంటూ మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్ డీసీసీబీ డైరెక్టర్ కిష్టాగౌడ్‌ల ఆధ్వర్యంలో రైతులు బుధవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిశారు. బస్వాపూర్ సింగిల్ విండోను విభజించి కాచాపూర్ గ్రామంలో విండోను తిరిగి ప్రారంభింపజేసి తమకు మేలు చేయాలని రైతులు షబ్బీర్‌అలీని కోరారు. మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి, నేతలు బైండ్ల దశరథం, ఊడేం గాలిరెడ్డి, శ్రీధర్, డైరెక్టర్ రాజనర్సింహారెడ్డి, తదితరులున్నారు.

ఉపన్యాస పోటీల్లో ప్రతిభ

పిట్లం(జుక్కల్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి నిలయంలో బుధవారం రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పిట్లంలోని బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థిని మలేహ మహేక్ కామారెడ్డి జూనియర్ రెడ్ క్రాస్ తరఫున పాల్గొని పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. నేడు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతి అందుకోనుంది. విద్యార్థినిని ప్రిన్సిపల్ సంజీవ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ





భిక్కనూరులో జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

రాజంపేటలో..



బాన్సువాడలో ..



నస్రుల్లాబాద్‌లో జాతీయ జెండాలతో విద్యార్థులు



పాల్వంచలో..

సాక్షి నెట్‌వర్క్: హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో జిల్లాలో పలు చోట్ల తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని జయహో భారత్, భారత్ మాతాకీ జై అంటూ బీజేపీ నాయకులు నినాదాలు చేశారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటాలని బీజేపీ నేతలు కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో బీజేపీ కార్యకర్తలు, నాయకులతో పాటు విద్యార్థులు, స్థానికులు కూడా పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న రాజీవ్ సందేశ్ జ్యోతి యాత్ర



కామారెడ్డి టౌన్: రాజీవ్ సందేశ్ జ్యోతి యాత్ర బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ సందేశ్ యాత్ర జ్యోతిని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియలు అందుకున్నారు. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాస్‌రావు మాట్లాడారు. రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలు చేసిన గొప్ప మహా నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్లు వంశీ, మమత, చాట్ల రాజేశ్వర్, నాయకులు భీమ్ రెడ్డి, యాదవరెడ్డి, తేజపు ప్రసాద్, బట్టు మోహన్, లడ్డు, మాజీ జెడ్పీటీసీలు నారెడ్డి మోహన్ రెడ్డి, నిమ్మ మోహన్ రెడ్డి, రాజాగౌడ్, పంపరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించాలి



వినతి పత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్‌లు

మద్నూర్(జుక్కల్): గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు మొరపెట్టుకున్నారు. ఎంపీడీవో కార్యాలయానికి బుధవారం తాజా మాజీ సర్పంచ్‌లు తరలివెళ్లి ఎంపీడీవో రాణికి వినతి పత్రం అందించారు. ఉమ్మడి మద్నూర్ మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో పనులు చేసి ఎంబీ రికార్డులు ఉన్న తమకు బిల్లులు రావడం లేదని, దీంతో మా కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా దారుణంగా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పోటీపడి సర్పంచ్‌లు అభివృద్ధి పనులు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం మా బిల్లులు చెల్లించకుండా మా జీవితాలతో చెలగాటమాడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీలకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను మాకు చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు. మాజీ సర్పంచ్‌లు సురేష్, గఫార్, మధుకర్, హన్మాండ్లు, కాశీనాథ్ పటేల్, ఏంకే పటేల్, రాజు పటేల్ తదితరులున్నారు.

మెరిట్ ఆధారంగానే డీలర్లను ఎంపిక చేయాలి



బాన్సువాడ రూరల్: రేషన్ డీలర్ల ఎంపికలో ఇంటర్వ్యూ విధానం రద్దుచేసి పరీక్షలో వచ్చిన మెరిట్ ఆధారంగానే నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ నాయకులు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన వారికే ఇంటర్వ్యూలలో ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధానం వల్ల అధికమార్కులు సాధించిన వారు నష్టపోతున్నారని అన్నారు. ఈ మేరకు ఆర్డీవోకు మెమొరాండం అందజేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జి.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, నాయకులు కోనాల గంగారెడ్డి, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



బాన్సువాడ రూరల్: కొత్తాబాది మోడల్ స్కూల్ వద్ద ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తాము విధుల్లో చేరి 12 ఏళ్లు పూర్తయినా నేటికీ ప్రమోషన్లు ఇవ్వలేదని, కనీసం బదిలీలు కూడా చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమతో పాటు ఇతర శాఖల్లో ఉద్యోగాలు సాధించిన వారు ఇప్పటికి రెండు ప్రమోషన్లు పొందారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 21న హైదరాబాద్‌లో రిలే నిరాహార దీక్ష శిబిరం ప్రారంభిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ ఫకీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. షీ టీం, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన, డ్రగ్స్, మత్తు పదార్థాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. షీటీం ఫోన్‌నెంబర్ 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవాలని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్‌లు 100, 108, 181లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోండి



రామారెడ్డి: భవన నిర్మాణ రంగ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భవన నిర్మాణ రంగ కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రామారెడ్డి మండల భవన నిర్మాణ రంగ కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పందిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బొడ్ల శంకర్, బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా పూసల శివ, కోశాధికారిగా ఆకుల రాజయ్య, ప్రచార కార్యదర్శిగా గంగాధర్, నారాయణను ఎన్నుకున్నారు. రామారెడ్డి సుతారి సంఘం అధ్యక్షులు దేమె రవి, రాజు, బింగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై విచారణ



నిజాంసాగర్(జుక్కల్): జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మహమ్మద్‌నగర్ మండలంలోని గాలీపూర్ గ్రామంలో ఎంపీవో అనిత, జీపీ కార్యదర్శిపై విచారణ చేపట్టారు. గాలీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన శ్రీనివాస్ ఇళ్ల మార్పిడి కోసం డబ్బులు తీసుకున్నా మార్పిడి చేయలేదని గ్రామస్తులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం ఎంపీవో గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. ఆ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

రేషన్‌డీలర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



బాన్సువాడ రూరల్: బాన్సువాడ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 9న రాత పరీక్ష నిర్వహించారు. 295 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 287మంది హాజరయ్యారు. పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి బుధవారం బాన్సువాడలో ఆర్డీవో రమేష్ రాథోడ్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రాజేశ్వర్‌తో కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాత పరీక్షలో సాధించిన మార్కులతో పాటు ఇంటర్వ్యూలో సాధించిన మార్కులను కలిపి మెరిట్ లిస్టును రూపొందించారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాచారెడ్డి: ఎన్నో ఏళ్లుగా బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ్వంది సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడారు. రాజీనామా చేసిన కార్మికులకు రూ.6 వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్తం

నేడు అఖండ భారత్ సంకల్ప దివస్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో నేడు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అఖండ భారత్ సంకల్ప దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వీహెచ్‌పీ నాయకులు బుధవారం తెలిపారు. కార్యక్రమానికి వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంసాగర్(జుక్కల్): యూనియన్ బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ నగర్ బ్రాంచ్ మేనేజర్ అభినవ్ తెలిపారు. బుధవారం మహమ్మద్ నగర్ యూనియన్ బ్యాంకు ఆవరణలో రైతులు, ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలు మాఫీ అయిన రైతులు వన్‌బీ, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎస్టీ సెల్ నాయకుడు లోక్యానాయక్ ఉన్నారు.

చిన్నమొత్తాల పొదుపుపై అవగాహన

బీబీపేట: ఇస్సానగర్‌లో బుధవారం తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ సుజిత్‌కుమార్ ఆధ్వర్యంలో డాక్ డెవలప్‌మెంట్ అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి తపాలశాఖ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో బీబీపేట మండల ఎస్‌పీఎం నర్సింలు, ఎంవో వెంకట్‌రాంరెడ్డి, బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

బీబీపేట: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా ఇస్తున్నట్లుగానే ఈ ఏడాది మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి బుధవారం ప్రత్యేకాధికారి పవన్‌కుమార్ చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. మొత్తం 25 మంది సిబ్బందికి రెండు జతల చొప్పున దుస్తులను అందజేశారు. కార్యదర్శి రమేష్, కారోబార్ సిద్ధరాం, శ్రీను, షంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు..

నిజాంసాగర్(జుక్కల్): ఒడ్డేపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మాతృ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీషర్టులను పంపిణీ చేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, సభ్యులు ప్రజా పండరి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రాంచందర్, హెచ్‌ఎం గంగారెడ్డి, ఐఈఆర్‌టీలు చిన్నసాయులు, సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికులకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

కామారెడ్డి అర్బన్: ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వివిధ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మకుమారీలు చంద్రకళ, రోజా, సునీత, సంతోషిణి, బీకే స్వామి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రూ.22 వేల జరిమానా

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని 24 జీపీలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో సురేందర్ మాట్లాడుతూ.. వివిధ పనులకు సంబంధించి రూ.22 వేల జరిమానా వేసినట్లు తెలిపారు. జరిమానాను ఫీల్డ్ అసిస్టెంట్‌ల నుంచి రికవరీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సతీశ్ యాదవ్, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏపీవో మధు, తదితరులున్నారు.